**సంస్కృతంలో చాలా శృంగార కథలున్నాయి! వాటికి తీసిపోని తెలుగు ''సంస్కృతం'' కథ!**

# పండిన రహస్యం

రాత్రి పదకొండు గంటలైంది.

''కవీసం ముప్పై ఏళ్ళు వస్తేగాని మగాళ్ళే అవి అమకోకు'' అన్న పెద్దల ఉవాచ హఠాత్తుగా గుర్తొచ్చింది వలభైలో పడుతున్న నాగార్జునకి.

అలిసి పోయి పడుకున్న అమల ముఖాన్ని అలరిస్తూ అల్లరి చేస్తున్న అలకల్ని అలా అలా సవరించాడు. ఆ మృదు స్పర్శకే ఆమె మత్తుగా కదిలి అరనవ్వుతో అటు తిరిగి పడుకుంది.

ఆమె ముఖం మీది ఎత్తుల మీదికి ఉబికిన స్వేద బిందువుల్ని సుతారంగా ఒత్తాడు. సామాన్యంగా నీరు పల్లానికి ప్రవహిస్తుంది! పల్లం నిండిపోతే అప్పుడు ఎత్తుల మీదికి ఒత్తుకుంటుంది. కాని మానవ దేహంలోని నీరు మాత్రం పల్లాల్ని వదిలి ముందుగా నాసాగ్రమూ, కనుబొమలూ - బుగ్గలూ, గడ్డమూ మొదలైన ఎత్తుల మీదికి వస్తుందేమిటో?

హంస ఈకల్ని చిలక ముక్కుతో రంగరించి తీర్చి నట్టున్న ఆమె పెదవుల్ని మరోసారి మాధుర్య ముద్రాంకితం చేసి, ఆ పారవశ్యంతో శయ్యదిగాడు నాగార్జున! మూసివున్న పడక గది కిటికీ తలుపులు తెరిచాడు.

తెరుస్తుంటే అతని కళ్ళు అప్రయత్నంగా ఎదురింటి కిటికీ తలుపుల మీద పడ్డాయి! ఆ తలుపులు కూడా అప్పుడే తెరుచుకుంటున్నాయి.

అదొక ఫస్ట్ ఫ్లోర్ ఫ్లాట్! అందులో ఒక వృద్ధ దంపతులు కాపరం వుంటున్నారు. ఆవిడకో అరవై, ఆయనకో అరవై ఐదూ ఏళ్ళ వయస్సుంటుంది. ఇద్దరూ మల్లె - మందారం లాగా వుంటారు. పిల్లలందరూ పెళ్ళిళ్ళా గట్రా ఐపోయి ఉద్యోగాల రీత్యా ఎక్కడెక్కడో వుంటున్నారుట! ఈ దంపతులు మాత్రం విడిగా ఈ ఫ్లాట్ తీసుకుని కాపరం వుంటున్నారు. మొత్తం పది మంది పిల్లలు వాళ్ళకి. అబ్బా ఎంత 'ఇది!' ఆ ఇది ఎంతది కాకపోతే ఈ వయస్సులో కూడా ఇలా ఇద్దరే విడిగా కాపరం వుంటారు?

ఈ వివరం అంతా అమల చెప్పింది. వాళ్ళొచ్చిన ఈ పది రోజులుగా తనూ చూస్తున్నాడు! ఆవిడ చీర నలగ నివ్వదు. ఆయన గడ్డం మాయనివ్వడు.

సాయంత్రం అయ్యేటప్పటికి ఆవిడ పువ్వులు పెట్టాల్సిందే, ఆయన సెంటు కొట్టాల్సిందే! ఇద్దరూ కలిసి ఈవెనింగ్ షైర్ కెళ్ళాల్సిందే.

** ** **

మర్నాడు మరీ అలిసి పోయింది అమల! ఉషారుగా కిటికీ తలుపులు తెరు స్తున్న నాగార్జునకి, నవ్వుతూ కిటికీ తలుపులు తెరుస్తున్న మిలట్రీ ముసలాయన కనిపించాడు. అన్నట్టు ఆయన మిలట్రీలో పని చేశాడట! ఆవిడ ఏదో గ్లాసు అందిస్తోంది.

** ** **

మూడో రోజు ముట్టుకుంటూనే ముడుచుకు పోయింది అమల! ముచ్చట చేసుకున్న నాగార్జున మెల్లిగా కిటికీ తలుపులు తెరిచాడు. సరిగ్గా అదే సమయంలో నవ్వుతూ కిటికీ తలుపులు తెరుస్తున్నాడు ముసలాయన! ఆ వృద్ధ ముత్తైదువ గ్లాసందిస్తోంది - పాల గ్లాసు కాబోలు!

** ** **

నాలుగో రోజు నవ్వి ఊరుకుంది అమల! మొక్కు తీర్చుకున్న నాగార్జున కిటికీ తలుపులు తీస్తుంటే, నవ్వుతూ కిటికీ తలుపులు తీస్తున్న ముసలాయన కనిపించాడు. సాలోచనగా చూశాడు నాగార్జున!

** ** **

ఐదో రోజు అంటుకో నివ్వలేదు అమల! ఒళ్ళంటుకునేంత కోరిక లేని నాగార్జున కిటికీ లోంచి బయటికి చూడసాగాడు. అవతలి కిటికీ తలుపులు మూసి వున్నాయి! అవి ఎప్పుడు తెరుచుకుంటాయా అని పదినిమిషాలు పది యుగాలుగా గడిపాడు. పదకొండో నిమిషంలో నవ్వుతూ కిటికీ తలుపులు తెరుచుకున్నాయి! స్టీలు గ్లాసు అందుకుని వెనక్కి తిరిగాడు ముసలాయన! టెన్షన్ పెరిగిపోయింది నాగార్జునకి.

** ** **

మర్నాడు ముసలాయన్ని కలుసుకున్నాడు. నీళ్ళు నములుతూ తన సందేహం బయట పెట్టాడు - ''బాబాయ్ గారూ...నలభైల్లో ఉన్న మేమే నాలుగు రోజుల్లో నలిగి పోతున్నామే! మీరు రోజూ హుషారుగా... కాస్త మీ యౌవన రహస్యం సెలవిస్తురూ!'' అన్నాడు.

''యౌవన రహస్యమేమిటోయ్?'' అన్నాడు బాబాయ్ గారు కాస్త గంభీరంగా.

''అదే సార్! రోజూ రాత్రి మీరు కూడా పడగ్గది కిటికీ తలుపులు ముయ్యడం -'' అంటూ తన ఫీలింగ్ అంతా బయట పెట్టాడు.

''చంపావయ్యా'' అని పెద్దగా నవ్వాడు ముసలాయన ''అదా! దోమల బాధ పడలేక రోజూ మస్కిట్ మ్యాట్స్ పెడతాం కదా? అది పెట్టిం తరువాత పది నిమిషాలు తలుపులన్నీ మూయ్యమని డైరెక్షన్‌లో ఉంది గదా! అదుగో ఆ పది నిమిషాలూ కిటికీ తలుపులు మూస్తాం! ఆ తరువాత తెరుస్తాం! అంతే!'' అని మళ్ళీ నవ్వి ''ఇక ఆ గ్లాసంటావా? అది నా స్లీపింగ్ పిల్సు... పిల్ల కాదు... పిల్స్!!'' అని మళ్ళీ నవ్వాడు.

** ** **

మర్నాడు నవ్వుతూ కిటికీ తలుపులు మూస్తున్న అమలా నాగార్జునలకి ''గుడ్‌నైట్'' చెప్తూ కిటికీ తలుపులు మూస్తూ మిలట్రీ దంపతులు కనిపించారు. సిగ్గుతో తల దించుకుంది అమల! నాగార్జునకి మాత్రం పండుకొనని సందేహం ఇంకా ఎక్కడో మేలుకునే వుంది! అది అతగాడికి అరవయ్యో ఏట గాని తీరదేమో మరి!!!

